క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక

ఖమ్మంవన్‌టౌన్: ఖమ్మం బీఆర్‌ఎస్ పార్టీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు చింత నిప్పు క్రిష్ణచైతన్య మంగళవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా.. పార్టీ కండువా కప్పి సీఎం సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి గెలుపునకు కృషి చేస్తానని క్రిష్ణచైతన్య పేర్కొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన వీరాభిమాని

ఖమ్మంమయూరిసెంటర్: తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామానికి చెందిన రామకృష్ణ తన గుండెలపై కేసీఆర్ బొమ్మను పచ్చబొట్టుగా వేసుకున్నాడు. ఈనేపథ్యాన ఖమ్మంకు వచ్చిన కేసీఆర్‌ను మంగళవారం రామకృష్ణ కలిసి ఒక ఫొటో దిగాడు.

బైరవునిపల్లిలో ఉద్రిక్తత..

నేలకొండపల్లి: మండలంలోని బైరవునిపల్లి పంచాయతీలో ఉన్న చెరువు మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో సభ్యులు గత కొంత కాలంగా రెండు వర్గాలుగా విడిపోయి చేపల వేటను ముందుకు పడనీయటం లేదు. కాగా, మొత్తం 38 మంది సభ్యులకు గాను, 6 గురు సభ్యులు ఇటీవల మృతి చెందారు. అయితే కొత్తగా మరో 19 మంది సభ్యత్వ నమోదును రాగా, చేపలవేటకు అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నారు. దీంతో మంగళవారం మత్స్య శాఖ ఏడీ ఆంజనేయస్వామి చెరువును సందర్శించి వివరాలు సేకరిస్తుండగా.. ఇరువర్గాల సభ్యులు వచ్చి చేపల వేటను చేయనిస్తారా లేదా అంటూ వాగ్వాదానికి దిగారు. ఇది రాజకీయ పార్టీలకు అంటించడంతో గ్రామంలో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి.

మ్యాచ్ ఫిక్సింగ్‌కు సిద్ధం

ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్‌కు తెరలేపాయని రైతు ఆత్మహత్యల నివారణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంజీరాల రాజేష్ అన్నారు. మంగళవారం ఖమ్మంలోని కస్బాబజార్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మసూద్‌అలీ, తేజస్విని పాల్గొన్నారు.

ప్రభుత్వాలు ప్రోత్సహించాలి



మాట్లాడుతున్న కృష్ణయ్య

నేలకొండపల్లి: సంక్షోభంలో ఉన్న పంచదార పరిశ్రమలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం అందించాలని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ నామా కృష్ణయ్య పేర్కొన్నారు. మండలంలోని రాజేశ్వరపురం ఫ్యాక్టరీలోని తన చాంబర్‌లో మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. చక్కెర ధర లేకపోవడంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 49 షుగర్ ఫ్యాక్టరీలకు గాను 11 ఫ్యాక్టరీలు మాత్రమే ఉన్నాయన్నారు. చెరుకు రైతుల బిల్లుల సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఫ్యాక్టరీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ యార్లగడ్డ కోటయ్య, డీజీఎం (కేన్) కె.అప్పారావు, ఫ్యాక్టరీ హెచ్‌ఆర్ నరేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం

నూరుశాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు



జి.రాకేష్ భవ్యశ్రీ బి.స్వాతి ఎం.భరత్
డి.భవ్య నితిన్ మోహన్ ప్రదీప్‌కుమార్

నేలకొండపల్లి/తిరుమలాయపాలెం/కూసుమంచి/రఘునాథపాలెం: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంగళవారం ప్రభంజనం సృష్టించారు. ఇందులో భాగంగా నేలకొండపల్లి మండలంలోని సింగారెడ్డిపాలెం గురుకుల బాలికల పాఠశాలతో పాటు ఆరెగూడెం, చెన్నారం, పైనంపల్లి పాఠశాలలు నూరుశాతం ఫలితాలు సాధించినట్లు ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు తెలిపారు. ఇందులో ఆరెగూడెం హైస్కూల్‌కు చెందిన గోరెంట్ల రాకేష్ 9.8 జీపీఏ సాధించి ప్రథమస్థానంలో నిలిచాడు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 323 మంది విద్యార్థులకు గాను 294 మంది పాసై 91 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు, బీరోలు, తెట్టెలపాడు జిల్లా పరిషత్ పాఠశాలలోని ఇంగ్లిష్ మీడియం విద్యార్థులు 100శాతం ఫలితాలు సాధించారు. కాగా, మండలంలోని బీరోలు పాఠశాల విద్యార్థిని పి.భవ్యశ్రీ 9.3 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది. అలాగే మండలంలోని మహ్మదాపురం పరిధిలోని గిరిజన గురుకుల పాఠశాలలో 98.4శాతం ఉత్తీర్ణత సాధించగా బానోత్ గణేష్, భూక్యా జితేందర్ 9.5 జీపీఏ సాధించి ప్రథమ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ పుల్లయ్య తెలిపారు. అలాగే కూసుమంచి మండలం నాయకన్‌గూడెం బీసీ వెల్ఫేర్‌తో పాటు బాలికల గురుకుల పాఠశాల, పాలేరు, ఈశ్వరమాధారం ఉన్నత పాఠశాల విద్యార్థులు నూరుశాతం ఫలితాలను సాధించారు. మండలంలో తొమ్మిది ఉన్నత పాఠశాలలతో పాటు కస్తూర్బా, పూలే బీసీ వెల్ఫేర్, టీఎస్‌డబ్ల్యూఆర్ (బాలికల) పాఠశాలలు ఉండగా.. టీఎస్‌డబ్ల్యూఆర్ విద్యార్థిని బానోత్ స్వాతి 10 జీపీఏ సాధించగా, పూలే బీసీ వెల్ఫేర్ (నాయకన్‌గూడెం) విద్యార్థి మారబోయిన భరత్, కూసుమంచి హైస్కూల్ విద్యార్థిని శ్రీజ 9.8 జీపీఏ సాధించింది. అంతేకాక రఘునాథపాలెం మండలంలోని తెలంగాణ గిరిజన గురుకుల ప్రతిభా పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు ముగ్గురు విద్యార్థులు ఆర్.నితిన్, ఎం.మోహన్, బి.ప్రదీప్‌కుమార్‌లు 9.8 జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపాల్ బాలస్వామి తెలిపారు.

పాఠశాలల వారీగా ఉత్తీర్ణత శాతం

ఖమ్మంరూరల్‌లో 89.01 శాతం..

ఖమ్మంరూరల్: మండలంలోని 16 ఉన్నత పాఠశాలలు, 6 ప్రైవేట్ పాఠశాలల్లో 743 మంది విద్యార్థులకు 662 మంది పాసై 89.01 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ శ్యాంసన్ తెలిపారు. ఇందులో కేజీబీవీ పాఠశాలలో కె. శ్రీవర్ష 9.5 జీపీఏ సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.

కామేపల్లిలో 95 శాతం..

కామేపల్లి: కామేపల్లి మండలం 95.4 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ వెంకటేశ్వరరావు తెలిపారు. మొదటి స్థానం ముచ్చర్ల-జాస్తిపల్లి స్కూల్ విద్యార్థిని దేవండ్ల భవ్య, ద్వితీయ స్థానం కొమ్మినేపల్లి స్కూల్ విద్యార్థి కె.నవీన్, తృతీయ స్థానం మద్దులపల్లి స్కూల్ విద్యార్థి పి.వేణు సాధించారు.

ఖమ్మంఅర్బన్‌లో 81.5శాతం, రఘునాథపాలెంలో 84.7శాతం..



రహీంపాషా చందుశ్రీ



కోయచెలక విద్యార్థి వెంకటేష్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఖమ్మంఅర్బన్/రఘునాథపాలెం: ఖమ్మంఅర్బన్‌లో 21 పాఠశాలల్లో మొత్తం 989 మంది విద్యార్థులకు 806 మంది ఉత్తీర్ణత సాధించి 81.5 శాతం ఫలితాలు సాధించినట్లు ఎంఈఓ ఎం.శ్రీనివాస్ తెలిపారు. అలాగే రఘునాథపాలెం మండలంలోని 10 పాఠశాలల పరిధిలో 307 మంది విద్యార్థులకు 260మంది ఉత్తీర్ణత సాధించి 84.7 శాతం ఫలితాలు సాధించగా.. రఘునాథపాలెం పాఠశాలకు చెందిన ఎస్‌కె.రహీంపాషా 9.5, కామంచికల్ పాఠశాలకు చెందిన ఎం.వివేకానంద 9.5 జీపీఏ సాధించి ప్రథమ స్థానంలో నిలిచినట్లు హెచ్‌ఎంలు తెలిపారు. కోయచలక పాఠశాలలో అత్యధికంగా 98శాతం ఫలితాలు సాధించి మండలంలోనే మొదటి స్థానంలో నిలవగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి వెంకటేష్‌ను గ్రామస్తులు అభినందించారు. అలాగే, రఘునాథపాలెం మండలంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల ఖమ్మం బాలికల-1 విద్యార్థినులు 98.4శాతంతో అత్యధిక ఫలితాలు సాధించగా.. మౌనిక, సాధియా, తన్వీర్ విద్యార్థులు 9.8 జీపీఏ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ స్వాతి తెలిపారు. అలాగే, రఘునాథపాలెంలోని కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో 96శాతం ఫలితాలు సాధించగా.. ఇందులో చందుశ్రీ 9.3, జీపీఏ సాధించి టాపర్‌గా నిలిచినట్లు పాఠశాల ప్రత్యేక అధికారి వై.లత తెలిపారు.

కేఎంసీకి రూ.9.05 కోట్ల ఆదాయం

ఖమ్మంమయూరిసెంటర్: ఏర్లీ బర్డ్ స్కీం ద్వారా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌కు రూ.9.05 కోట్లు ఆదాయం వచ్చింది. ఆర్థిక సంవత్సర ప్రారంభ నెల ఏప్రిల్‌లో రూ.9 కోట్లకు పైగా ఆదాయం రావడం ఇదే ప్రథమం. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక చొరవతో రెండేళ్లుగా కేఎంసీకి ఆస్తి పన్ను భారీగా సమకూరుతుంది. గతేడాది అత్యధికంగా రూ.8.60 కోట్లు ఆస్తి పన్నులు వసూలు చేయగా.. ఈ ఏడాది రూ.9.05 కోట్లకు పైగా పన్నులను వసూలు చేశారు. మంగళవారం అర్ధరాత్రి వరకు మరో రూ.2 లక్షల వరకు ఆదాయం వస్తుందని అధికారులు తెలిపారు.

అందరికీ అండగా ఉంటాం..

రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

ఖమ్మంవన్‌టౌన్: కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రజలందరికీ రఘురాంరెడ్డి అండగా ఉంటారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం కవిరాజ్‌నగర్‌లో మహావిష్ణు బిల్డర్స్, కాంపాటి పిచ్చయ్య ఆధ్వర్యాన నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డితో కలిసి మంత్రి మాట్లాడారు. ఖమ్మంతో పాటు రాష్ట్రంలోని అన్నీ సీట్లను గెలిపించుకునేందుకు నాయకులందరూ కార్యక్షేత్రంలోకి వెళ్లి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.

రాబోయే ఐదేళ్లు మీతోనే..

ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి



ఖమ్మంవన్‌టౌన్: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ విజయాన్ని అందించి తనను లోక్‌సభకు పంపిస్తే వచ్చే ఐదేళ్లు ప్రజల మధ్యనే ఉంటూ ఖమ్మం జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని సీపీఐ, సీపీఎంలను బలపర్చిన ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని ఓ హోటల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ఈ సమ్మేళనంలో యువ నాయకుడు తుమ్మల యుగంధర్, సాధు రమేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, ఎర్రం బాలగంగాధర తిలక్, దీపక్‌చౌదరీ, కొత్తా సీతారాములు, ఎండీ ముస్తఫా, చోటేబాబా, వడ్డెబోయిన నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

మాలలు, ఓయూ జేఏసీ మద్దతు

తిరుమలాయపాలెం/ఖమ్మంవన్‌టౌన్/ఖమ్మం మామిళ్లగూడెం/ఖమ్మంరూరల్: రిజర్వేషన్లను తొలగిస్తాం, రాజ్యాంగాన్ని మార్చివేస్తామని చెబుతున్న కేంద్రంలో బీజేపీని గద్దెదించి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని, అందుకు ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికే మాలలు, ఓయూజేఏసీ మద్దతు తెలపాలని మాల ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య, ఓయూ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలులో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్ గోపోజు రమేష్‌బాబు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో, ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో చెన్నయ్య మాట్లాడగా, ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఓయూ జేఏసీ నాయకులు పూసల రమేష్, సాగబోయిన పాపారావు, డాక్టర్ మండ్ల రవి ఆధ్వర్యాన మద్దతు తెలిపి ప్రచార స్టిక్కర్లు, బ్యానర్లను క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి సమక్షంతో ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్ బాబు, మన్నె శ్రీధర్‌రావు, మాల మహానాడు జిల్లా నాయకుడు గోపోజు పిచ్చయ్య, ఎ.రఘు, పప్పుల నరసింహారావు, పప్పుల బోసు, గోపోజు చిరంజీవి, ఎ.నాగరాజు, పప్పుల ప్రసా ద్, కామల్ల వీరభద్రం, డాక్టర్ బి.శ్రీనివాస్, లాలు, విజయ్, మధు, మెట్టు రవి తదితరులు పాల్గొన్నారు. అంతేకాక ఖమ్మంరూరల్ మండలంలోని పలు గ్రామాల్లో రఘురాంరెడ్డి విజ యాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించగా.. కాంగ్రెస్ నాయకులు కళ్లెం వెంకటరె డ్డి, మద్ది వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పిలిస్తే పలుకుతా..

బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి నామా ప్రచారం



పాత బస్టాండ్‌లో నామా ప్రచారం

ఖమ్మంమయూరిసెంటర్: తాను పిలిస్తే పలుకుతానని, ఎల్లవేళలా ఆటో డ్రైవర్లకు అందుబాటులో ఉంటానని బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పాత బస్టాండ్‌కు వెళ్లి ప్రయాణికులు, ఆటోవాలాలను కలిసి ఓట్లు అభ్యర్థించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డేరంగుల బ్రహ్మం, గొడ్డేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, చిత్తారు సింహాద్రి యాదవ్, మోరంపూడి ప్రసాద్, నామా రామారావు, నామా భవ్యతేజ, సాయిరాం, నల్లమోతు కోటేశ్వరరావు, ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు సందీప్, సుబ్బారావు, వెంకటేష్, పుల్లారావు, తాళ్లూరి హరీష్, చీకటి రాంబాబు, సరిపూడి గోపీ సందేశ్, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

దేశాభివృద్ధి మోదీతోనే సాధ్యం



పార్టీలో చేరిన వారితో గల్లా, తాండ్ర

ఖమ్మం మామిళ్లగూడెం: దేశాభివృద్ధి మోదీతోనే సాధ్యమని ఖమ్మం బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు అన్నారు. మంగళవారం బోనకల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యాన తాండ్ర వినోద్‌రావు క్యాంప్ కార్యాలయంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. పాపినేని మోహన్‌రావు, నాగేశ్వరరావు, రవి, రామచంద్రరావు తదితరులు పార్టీలో చేరగా.. వారికి కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జి.నాగేశ్వరావు, అప్పారావు, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ శ్రేణుల ఇంటింటి ప్రచారం..

ఖమ్మంఅర్బన్: నగరంలోని 4, 5వ డివిజన్‌లో యూపీహెచ్ కాలనీ, ఖానాపురం, బాలాజీనగర్ తదితర ప్రాంతాల్లో బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ సతీమణి వినీలరావు మంగళవారం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అర్బన్ టౌన్ అధ్యక్షుడు కుమిలి శ్రీనివాసరావు, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, డివిజన్ నాయకులు రామారావు, వీరయ్య, రమేష్ కోటేశ్వరరావు, వెంకన్న మోహన్, విజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జడ్జిని కలిసిన సహకార సంఘం డైరెక్టర్లు

ఖమ్మంలీగల్: జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన జి.రాజగోపాల్‌ను పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా న్యాయవాదులు, సహకార సంఘం అధ్యక్షుడు కాసర రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యాన జడ్జిని కలిసి మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీ, ప్రధాన కార్యదర్శి నోముల వెంకటేశ్వరరావుతో పాటు పిడతల రాంమూర్తి, పాముల దానయ్య, బెండడి కుమార్, అనుముల నర్సింహారావు, భూక్యా రమేష్, దేవకీ శ్రీనివాసరావు గుప్తా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేరళ్ల శ్రీనివాసరావు తదితరులు జడ్జిని కలిశారు.

శ్రీశ్రీకి సాహితీవేత్తల నివాళి

ఖమ్మంగాంధీచౌక్: యుగకవి శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీశ్రీ) 124వ జయంతి సందర్భంగా మంగళవారం నగరంలోని శ్రీశ్రీ విగ్రహానికి సాహితీవేత్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వికాస వేదిక గౌరవ అధ్యక్షుడు బుక్కా సత్యనారాయణ, కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్, రేళ్ల శ్రీనివాస్, పి.రమేష్‌బాబు, పుల్లయ్య పాల్గొన్నారు.

రామదాసు మందిరం సందర్శన

నేలకొండపల్లి: హైదరాబాద్ రంజీ క్రికెటర్ ఆర్.నాగేందర్ నేలకొండపల్లిలోని రామదాసు ధ్యాన మందిరాన్ని మంగళవారం సందర్శించారు. మందిరంలో అర్చకుడు సౌమిత్రి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బౌద్ధక్షేత్రాన్ని, రాజేశ్వరపురంలోని మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీని సందర్శించారు. డివిజనల్ పంచాయతీ అధికారి ప్రభాకర్, ఎంపీడీఓ ఎం.యర్రయ్య, పంచాయతీ కార్యదర్శి దేవేందర్ పాల్గొన్నారు.

కార్మికులకు న్యాయం చేయాలి

తిరుమలాయపాలెం: కేంద్రంలో పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఎలాంటి ఉపాధి అవకాశాలు లేకుండా మోసం చేసిందని ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు ఆరోపించారు. మంగళవారం మండలంలోని పిండిప్రోలులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐకేఎంఎస్ డివిజన్ నాయకుడు సోమనపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రాయిండ్ల చిరంజీవి, చిర్రా భిక్షం, రాయబారపు యోహాన్, సీతారాములు, పాల్గొన్నారు.

కళాకారులపై దాడిని ఖండిద్దాం

ఖమ్మంమయూరిసెంటర్: వరంగల్ నగరంలోని కాకతీయ యూనివర్సిటీలో సమావేశం నిర్వహించుకుంటున్న సమూహ సాహితీ సంస్థకు సంబంధించిన కవులు, కళాకారులపై మతోన్మాద ఏబీవీపీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వివిధ రాజకీయ, సామాజిక, ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. దాడిని నిరసిస్తూ మంగళవారం స్థానిక జెడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రత్యామ్నాయ పౌర సమూహం ఆధ్వర్యాన నిరసన కార్యక్రమం చేపట్టారు. బాగం హేమంతరావు, నున్నా నాగేశ్వరరావు, ఆవుల అశోక్, మోహన్‌రావు, డాక్టర్ గోపీనాథ్, శేషగిరిరావు, కాకి భాస్కర్, చిర్రా రవి, దేవిరెడ్డి విజయ్, బండారు రమేష్, ఇటికాల రామకృష్ణ, ఆజాద్, మస్తాన్, పోటు ప్రసాద్, యర్రా శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు. నగరంలోని గిరిప్రసాద్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఏఐఎస్‌ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఇటికాల రామకృష్ణ ఏబీవీపీ విద్యార్థులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ఏఐఎస్‌ఎఫ్ బాధ్యులు మడుపల్లి లక్ష్మణ్, శివ, వంశీ, రోహిత్, పాల్గొన్నారు.